


ఆదివారం 5 అక్టోబర్ 2025 పేజీలు : 10



# అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం చివరి రోజు అంగరంగ వైభవంగా అమ్మవారి శోభా యాత్ర ఊరేగింపు మేళ తాలతో మహిళల దాండియా కోలటలతో, యువకుల ఆటపాటలతో, బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుంభం, ఖడ్గలు, అనంతరం అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను వేలం పాట నిర్వహించారు.

# బతుకమ్మ చీరలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



బతుకమ్మ చీరల పేరుతో 65 లక్షల మహిళలను మోసం చేసిన ముఖ్యమంత్రి.

బతుకమ్మ చీరలకే గతి లేదు! కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాడట.

నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ డిమాండ్.

# బిజెపి నేతల్లో వర్గ పోరు..!



నల్లమల్లలో కమలం వికసించేనా ..? బిజెపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల

ఇద్దరి మధ్య పచ్చి గడ్డి వేస్తే బగ్గు మంటుంది

ఇద్దరి మధ్య సయోధ్య కుదురించడానికి బి ప్లాన్ అమల్లో ఉందా..?

లోకల్ బాడీస్ ఎన్నికల్లో.. ఎవరిది ఎటు దారి..!

ఇటీవల గువ్వల సభకు.. ర్యాలీకి దూరమైన.. తండ్రి, తనయుడు

అచ్చంపేట బిజెపి శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది



నాగర్ కర్నూల్ జిల్లా కమలం పార్టీలో నాయకుల మధ్య సమన్వయ లేకపోవడం ద్వారా నాగర్ కర్నూలు జిల్లాలో కమలం వికసిస్తుందా? లేదా అనే కోణంలో పలు అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. బి ఆర్ఎస్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే గువ్వల ఇటీవల బిజెపి పార్టీలో చేరిన విషయం విధితమే..

# అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

-స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు చిన్నంబావి మండలంలో ఉత్సాహంగా బీజేపీ పార్టీ నాయకులు సమావేశం

**చిన్నంబావి, మండలం అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి):** చిన్నంబావి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశం మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో బీజేపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యకలాపాలపై చర్చ జరిగింది.మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ, ప్రతి గ్రామానికి సంబంధించిన జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ స్థానాల కోసం పోటీ చేయడానికి సిద్ధమవ్వాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తల నుంచి వచ్చిన వినతులు, సూచనలను సమీక్షించి, తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొల్లాపూర్ తాలూకా కన్వీనర్ మేకల శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసి, బీజేపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకువచ్చే శక్తి బీజేపీకే ఉంది. చిన్నంబావి మండలంలో బీజేపీ పార్టీ రైతులకే కాదు, అణగారిన వర్గాలకు, సామాన్య ప్రజలకు న్యాయం చేసే శక్తిగా ఎదిగింది. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధిక స్థానాలు సాధిస్తుందని నాకు నమ్మకం ఉంది” అని తెలిపారు. రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ పిలుపునిచ్చారు ఎన్నికల





షెడ్యూల్ వెలబడిన నేపథ్యంలో చిన్నంబావి మండల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ముందుగా ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల జరుగుతున్నందున బీజేపీ అభ్యర్థిని గెలుపునకు కృషి చేయాలని పేర్కొన్నారు రానున్న ఎన్నికల్లో బీజేపీ మండలంలో మెజార్టీ స్థానాలను కైలాసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు నంది శేఖర్ రెడ్డి, గణేష్ రెడ్డి, మేకల చెన్నయ్య, ఈ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, ఉగ్ర నరసింహ, యువ మోర్చా అధ్యక్షులు కే విజయ్ కుమార్, సంపత్ కుమార్, సాయి ప్రణీత్ గౌడ్, నాగ మద్దిలేటి, మరియు వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

బతుకమ్మ చీరల పేరుతో 65 లక్షల మహిళలను మోసం చేసిన ముఖ్యమంత్రి.

బతుకమ్మ చీరలకే గతి లేదు! కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాడట.

నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ డిమాండ్.

**కొల్లాపూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన వచ్చి 22 నెలలు అధికారంలోకి అవుతున్నది. వచ్చాక ఎన్నో మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కి మాయమాటలతో ప్రజాపాలన నడుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం. ఆరు గ్యారెంటీలు 60 అబద్దాలతో హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిన ప్రజాపాలన ప్రభుత్వం, ప్రతి సంవత్సరము గ్రామాలలో విజయదశమి పండుగ సందర్భంగా గ్రామాలలో బతకమ్మ చీరలు పంచాలి. గ్రామాలలో ప్రజలు కన్నుల్లో వత్తులు వేసుకొని దసరా పండుగ ముందర చీరలు వస్తాయని ఎదురు చూశారు. కనీసం బతుకమ్మ పండుగ కూడా చివరి దశకు చేరుకుంది. అయినా కూడా ఇంతవరకు ఒక్క చీర ఇవ్వలేని పల్లెల్లో ఆడపడుచులు ఆవేదనను ప్రభుత్వానికి వ్యక్తం చేశారు, చేత కానప్పుడు హామీలు ఇవ్వద్దని ముఖ్యమంత్రికి ప్రతి పల్లెలో ఆడపడుచులు ఆవేదనలు తెలిపారు. ఏమైనా అంటే ప్రతిపక్ష పార్టీ మీద పడి ఏడవడం తప్ప? రేవంత్ రెడ్డి ఏమి చేశాడు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవాళ్లకు రెండు చీరలు ఇస్తానని, వాళ్లను మోసం చేశాడు. అదేవిధంగా మహిళా సంఘాల మహిళలకు, రెండు చీరలు ఇస్తానని వాళ్లను దారుణంగా మోసం చేశాడు. మళ్లీ బతుకమ్మ చీరల పేరు తీసేసి ఇందిరమ్మ మహిళా శక్తిగా పేరు మార్చడం తప్ప ఏమీ ప్రజలకి అందించింది ఏదీలేదు



అని.డీకే మాదిగ తెలిపారు. గత ప్రభుత్వం నాణ్యతలేని చీరలు ఇచ్చారని చెప్పుకొచ్చిన రేవంత్ రెడ్డి ! మరి మీరు కనీసం అది కూడా ఇవ్వలేదు కదా!! ప్రతి మీటింగ్ లో ఏదో ఒక హామీ ఇవ్వడం అది అమలుపరచకపోవడం కేవలం రేవంత్ రెడ్డి కే సాధ్యం అని! డీకే మాదిగ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని హామీ ఇచ్చాడు. తెలంగాణ రాష్ట్రంలో 65 లక్షల మహిళలు ఉన్నారు మరి వారందరినీ కోటీశ్వరులను చేయాలంటే, మీ ప్రభుత్వం దగ్గర ఖజానా ఉందో లేదో ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోండి అని మాట్లాడారు.నరం లేని నాలిక ఎన్నో మాట్లాడుతుంది. మాట్లాడినట్టు హామీలు అమలు పరచాలి. మీరు మహిళలను కోటీశ్వరులను చేసుకోడం ఏమో గాని? మీరు అమలు చేస్తానన్న ఆరు గ్యారెంటీలు ప్రజలకు అమ్ములు పరిచయంత వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని డీకే మాదిగ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మహిళలకు ప్రతి దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేసేవారని రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి డీకే మాదిగ గుర్తు చేశారు. మీ ప్రభుత్వం, అలివి కానీ హామీలు ఇవ్వడం! వాటిని మర్చిపోయి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం!! మీకు వెన్నతో పెట్టిన విద్య రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా సమయం ఉంది! మంచి పరిపాలన రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండే రకంగా కార్యచరణ తీసుకోండి.

## 30 సంవత్సరాల కిందట చదివి విడిపోయిన స్నేహితులు మళ్లీ కలవడం ఆనందం.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సభను జయప్రదం చేయండి.




**కొల్లాపూర్ అక్టోబర్4 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 1995-1996. పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు.

గతంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న స్నేహితులతో ఆత్మీయులతో మా స్నేహబంధం ఆత్మీయ కలయిక పూర్వ విద్యార్థు ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేస్తున్న మిత్రులందరికీ శుభోదయం. మిత్రులందరు కలిసి పూర్వ విద్యార్థుల గ్రూపును యాడ్ చేసుకుని అందులో అందరినీ పలకరించుకోవటం సమస్యలను పరిష్కరించుకోవడం ఆనందకరంగా ఉన్నది.(05-10- ఆదివారము రోజు) పెంట్లవెల్లి మండల. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుంది కాబట్టి అందరూ పూర్వ విద్యార్థులు పాల్గొనాలని కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. మన పోగ్రామ్ కు ఆరు రోజులు మాత్రమే మిగిలి ఉన్నది. కావున ప్రతి ఒక్కరు కూడా ఐదవ తారీకు వరకు చురుకుగా.ప్రోగ్రాంలో పాల్గొనవలసిందిగా మనవి. మన పోగ్రామ్ కు ఒక ప్రత్యేకత గుర్తింపు ఉంది అదేంటంటే 30 సంవత్సరాల కు చదువుతూ విడిపోయిన స్నేహితులము మళ్ళీ కలవడము ఆనందంగా ఉంది. చౌట చెరువులో స్నానాలు చేసిన గుర్తులు జటప్రోలు సముద్రంలో చేసిన స్నానాలు సామాన్య శాస్త్రం బోధించిన సత్యం ఉపాధ్యాయులు చేతి వేలు మధ్యలో పెన్ను పెట్టిన గుర్తులు సాంఘిక శాస్త్రం బోధించిన వెంకటస్వామి ఉపాధ్యాయులు పాఠాలు చదవలేదని భుజముపై కొట్టిన తీపి గుర్తులు. క్లాస్ రూమ్ లో పాటలు ఉపాధ్యాయులు బోధిస్తుంటే కిటికీలో నుంచి లక్ష్మి టాకీస్ సినిమాకు వెళ్ళిన గుర్తులు, పదవ తరగతి చదువుకునే వయసులో చేసిన అనేక చిలిపి పనులు గుర్తు చేసుకోవడానికి అందరి ఒకచోట కలుసుకొని మళ్లీ ఆ గుర్తులను గుర్తు చేసుకోవడానికి.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుంది కాబట్టి మన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనకు విద్యాబోధనలు చెప్పిన గురువులను స్టేజి పైకి ఆహ్వానించి ఉపాధ్యాయులకు సాలువ పూలదండలతో విద్యార్థులు సత్కరించడం. స్టేజి పైన విద్యార్థులు గతంలో చేసిన చిలిపి పనుల గురించి సాధించిన విజయాల గురించి ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవడం ఉంటుంది. ఉపాధ్యాయుల ప్రసంగాలు అయిన తర్వాత ఉపాధ్యాయులకు మేముటోలూ విద్యార్థులు ఉపాధ్యాయులకు బహుకరించడం. ప్రోగ్రాంలో భోజన కార్యక్రమాలు కూడా ఉంటాయి. బగారా అన్నం. పప్పు. టమాట చెట్నీ. సాంబారు. బెండకాయ ఫ్రై. బజ్జీలు. సొంగలు. పెరుగు.బక్షాలు. చిత్రన్నం. వైట్ రైస్. వెరైటీ భోజనం కార్యక్రమాలు వచ్చిన అతిథులకు ఉంటుంది. అప్పటి విద్యార్థులు ఇప్పుడు యజమానులుగా మారారు పిల్లలు తాతలు తండ్రులు అయ్యారు కాబట్టి ఒక్కసారి మనమందరం కలుసుకొని తీపి గుర్తులను గుర్తు చేసుకోవటానికే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమానికి అందరూ భాగ్యస్వాములు కావాలి.

# ప్రేమ పేరుతో మోసం చేసిన దళిత యువతి మృతికి కారకుడైన కానిస్టేబుల్

-చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్ ను వారి కుటుంబ సభ్యులను అరెస్టు చేయాలి

**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 04:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో ప్రియాంకను వేధింపులకు గురి చేసిన ప్రియాంక మృతికి కారకులైన కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేయాలి ప్రియాంక ఫోన్ కాల్ లిస్ట్ తీసి,అని రకాలుగా దర్యాప్తు చేయాలి,పోలీసు వారు ఈ కేసులో ఎలాంటి వివక్ష లేకుండాగా నిష్పక్షపాక్షంగా విచారణ చేపట్టాలి.గద్వాల దళిత,ప్రజా సంఘాల డిమాండ్ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ రఘునాథ్ గౌడు ప్రియాంకను ప్రేమిస్తున్నను అని పెళ్లి చేసుకుంటానని యువతితో కొన్నాళ్లు తిరిగి పెళ్లి చేసుకోమనే సారికి ముఖం చాటేయటంతో మనస్థాపం చెందిన దళిత యువతి శనివారం రోజు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకుని గద్వాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రియాంక మృతి దేహాన్ని సందర్శించి మాట్లాడిన ప్రజా సంఘాల నాయకులు.ఖమ్మం జిల్లాకు చెందిన ప్రియాంక,చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ రఘునాథ్ గౌడ్ గత కొన్నేళ్లుగా రఘునాథ్ గౌడు ప్రేమిస్తున్నను పెళ్లి చేసుకుంటానని యువతితో కొన్నాళ్లు తిరిగి కొంతవరకు డబ్బుపారంగా వాడుకొని పెళ్లి చేసుకోమనే సారికి ముఖం చాటేయటంతో మనస్థాపం చెందిన దళిత యువతి ఆత్మహత్య



చేసుకున్నది.ఆయువతి రెండు నెలల క్రితం చిన్నోనిపల్లి గ్రామానికి రఘునాథ్ గౌడ్ పెళ్లికి నిరాకరించడంతో అప్పట్లోనే గద్వాల జిల్లా పోలీసులను ఆశ్రయించింది.చీటింగ్ కేసు నమోదు కాగ ఆయువకుడు జైల్లుకు వెళ్లి ఇటీవల విడుదల అయ్యాడు.అప్పటి నుంచి రఘునాథ్ గౌడ్ ఇంట్లోనే ఆ యువతి ఒకతే నివసిస్తోంది.కాగ ఆ యువకుడు పెళ్లికి నిరాకరించడంతో రెండు రోజుల క్రితం పురుగుల మందు సేవించింది గద్వాల ఆసుపత్రిలో చికిత్స అనంతరం తిరిగి ఆ గ్రామానికి చేరుకున్న ప్రియాంకను అక్కడే ఉన్న రఘునాథ్ గౌడ్ కుటుంబ సభ్యులు 20 మంది పైగా ఆమె పట్ల అసభ్యకరంగా పదజాలంతో మాట్లాడినట్లు తెలియపరిచారు కావున ప్రియాంక ఫోన్ ను అని రకాలుగా దర్యాప్తు చేయాలి,పోలీసు వారు ఈ కేసులో ఎలాంటి వివక్ష లేకుండాగా నిష్పక్షపాక్షంగా విచారణ చేపట్టి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపియాలని డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...



అమ్మవారి శోభా యాత్ర.....
మహిళలచే దాండియా మహారాష్ట్ర బృందం చే డోల్ వాయిద్యం....
బాణసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున ఊరేగింపు..

**కల్వకుర్తి,అక్టోబర్ 4 ( ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో గత పది రోజులుగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది అని దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం చివరి రోజు అంగరంగ వైభవంగా అమ్మవారి శోభా



యాత్ర ఊరేగింపు మెళ తాలతో మహిళల దాండియా కోలటలతో, యువకుల ఆటపాటలతో, బాణసంచా కాలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి కుంభం, ఖడ్గలు, అనంతరం అమ్మవారి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను వేలం పాట నిర్వహించారు. 82 116 రుపయలకు ఇప్పపాడు బాలస్వామి దక్కించుకున్నారు అయిన దెవలయం చైర్మన్, ఉత్సవ కమిటీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అమ్మవారిని 10 రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి అమ్మవారిని చీరలను వేలం పాట నిర్వహించారు ఈ వేలం పాటలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీ పడి చీరలను దక్కించుకున్నారు వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధాన కూడళ్ల ద్వారా శోభా యాత్ర ఊరేగింపు కొనసాగింది. నరసింహ స్వామి , హిరణ్య కశిపుడు పాత్రలు అందరినీ ఆకట్టుకుంది.సాయంత్రం ఎలకల్ రోడ్డు లోని శ్రీనివాస్ రికార్డు గ్రేటర్ ఇండస్ట్రీలో అమ్మవారి అబ్బవత స్నానం తో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా దాతలను బహుమతులతో శాలువా కప్పి ఘనంగా సన్మానించిడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్, ఉత్సవ కమిటీ సలహాదారులు వాస శేఖర్ తదితరులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గంగారం లో భక్తిశ్రద్ధలతో అమ్మవారి శోభయాత్ర


**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 04(ప్రజా జ్యోతి** గత తొమ్మిది రోజులుగా విశేష పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవారిని 11వ, రోజు చెరువుకట్ట దగ్గర నిమజ్జనం చేశారు.బిజినపల్లి మండలం గంగారం గ్రామంలో రామాలయం దేవస్థానం వద్ద సీతారామస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారికి గత తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించి భజనలు, కీర్తనలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు.అంతకుముందు అమ్మవారి కలశాన్ని వేలంపాట పాడగా డాక్టర్ చంద్రపాల్ రెడ్డి/మాధవి దంపతులు 20,000 రూపాయలకు అమ్మవారి కలుశం కైవసం చేసుకున్నారు,అమ్మవారి వెండి విగ్రహాన్ని మంగలి జంగయ్య 12,000కు కైవసం చేసుకున్నారు.అదే విధంగా అమ్మవారి చీరలు కులమతాలకు అతీతంగా ముస్లిం కులానికి చెందిన జానపద కళాకారుడు జాహంగీర్,కిరణ్ కుమార్, రామకృష్ణ, ఒక్కొక్క చీర రూ :5000 కు కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గంగారం గ్రామంలో రామాలయం వద్ద అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తొమ్మిది రోజులపాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రామాలయం వద్ద బతుకమ్మ పాటలతో బొడ్డెమ్మలతో ప్రతిరోజు పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి విగ్రహం పెట్టడం ద్వారా గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటారన్నారు.ముఖ్యంగా దసరా పండుగను గంగారం గ్రామంలో కులమతాలకు అతీతంగా జరుపుకుంటామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్తిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూచుకుల్ల సుహాసన్ రెడ్డి,డాక్టర్ రాంరెడ్డి,రాజేందర్ రెడ్డి, బురయ్య, ఉపనముని శాంతయ్య,రవి శర్మ, గ్రామ మహిళలు అమ్మవారి శోభాయాత్ర లో పాల్గొన్నారు.

## కృష్ణ బ్రిడ్జి వద్ద శాశ్వత చెక్పోస్ట్ ఏర్పాటు

-కృష్ణ ఎస్సై నవీద్





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి):** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దుల్లోని కృష్ణ బ్రిడ్జ్ వద్ద 24/7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ నవీద్ తెలిపారు. నారాయణపేట జిల్లాలోకి అనధికార రవాణా, మద్యం, గంజాయి ఇతర చట్ట విరుద్ధంగా జిల్లాలోకి రాకుండా నివారించడానికి మరియు దొంగతనాల నివారణకు చెక్ పోస్ట్ కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజు నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ నవీద్ గారు తెలిపారు. అలాగే చెక్పోస్ట్ వద్ద సిసి కెమెరాలు లైటింగ్, 24 గంటల షిఫ్ట్ ల వారిగా పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# బిజెపి నేతల్లో వర్గ పోరు..!



**నల్లమల్లలో కమలం వికసించేనా ..?**
**బిజెపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల**
**ఇద్దరి మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గు మంటుంది**
**ఇద్దరి మధ్య సయోధ్య కుదురించడానికి బి ప్లాన్ అమల్లో ఉందా..?**
**లోకల్ బాడీస్ ఎన్నికల్లో.. ఎవరిది ఎటు దారి..!**
**ఇటీవల గువ్వల సభకు.. ర్యాలీకి దూరమైన.. తండ్రి, తనయుడు**
**అచ్చంపేట బిజెపి శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా కమలం పార్టీలో నాయకుల మధ్య సమన్వయ లేకపోవడం ద్వారా నాగర్ కర్నూలు జిల్లాలో కమలం వికసిస్తుందా? లేదా అనే కోణంలో పలు అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. బి ఆర్ఎస్ పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే గువ్వల ఇటీవల బిజెపి పార్టీలో చేరిన విషయం విధితమే.. ఇదిలా ఉండగా అంతకుముందే మాజీ ఎంపీ రాములు బి ఆర్ఎస్ పార్టీని వీడి తమ తనయుడి భవిష్యత్తు దృశ్య కమలం గూటికి చేరడం అదే సమయంలో తనయుడికి నాగర్ కర్నూలు జిల్లా బిజెపి పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వడంతో బిజెపి పార్టీలో చురుకుగా కొనసాగుతున్న తనయుడు.. ఇద్దరి నాయకుల్లో సయోధ్య కుదురుతుందా? నేతలు ఇద్దరు కలిసి పార్టీలో పని చేస్తారా? అనేక సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి. ఇద్దరి సయోధ్య కుదిరితే బిజెపి పార్టీ బలపడుతుందా అనేక అంశాలకు అచ్చంపేట కేంద్రంలో రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాగా గువ్వల బాలరాజు పార్టీలో చేరిన అనంతరం నవంబర్ 17న మొట్టమొదటిసారి నల్లమల్ల ప్రాంతానికి రాగ.. ఆ సభలో కానీ బైక్ ర్యాలీలో గాని తండ్రి కొడుకుల జడ కనిపియలేదు. దీంతో ఇద్దరి మధ్య సయోధ్య ఎలా కుదురుతుందని పట్టణ ప్రజల్లో ఎక్కడ చూసినా చర్చ మొదలైంది. ఉద్యమ నాయకుడు రెండు దశాబ్దాల పాటు గులాబి పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటూ.. మొదటి సారిగా 2014లో ఎమ్మెల్యేగా గెలిచి.. 2018 లో కూడా రెండవసారి అచ్చంపేట ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజు తనదైన శైలిలో.. రాష్ట్రంతో పాటు దేశంలో కీలక నాయకుడిగా ఆయన ముద్ర వేసుకున్నారు. కాగా 2023 ఎన్నికల్లో గువ్వల బాలరాజు పై స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ విజయ దంకా మోగించారు. ఇటీవల కాలంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆధ్వర్యంలో గులాబీ గూటికి చేరిన గువ్వల బాలరాజ్. మాజీ సి ట్టింగ్ఎంపీ రాములు.. గువ్వల బాలరాజ్ మధ్య సయోధ్య కుదరక బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకొని తమ తనయుడికి ఎంపీ టికెట్ ఇవ్వడం ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేసి మూడు లక్షల 50 వేల పైచిలుకల ఓట్లు సాధించి, పోతుగంటి భరత్ ప్రసాద్ ఓటమిపాలైన విషయం విధితమే. అప్పటినుండి తండ్రి తనయుడు పార్టీలో తమదైన శైలిలో పార్టీలో క్రియాశీలికంగా నాగర్ కర్నూలు జిల్లాలో వ్యవహరిస్తున్నారు. అయితే ఇద్దరు ఒకటే గూటికి చేరిన పక్షుల్లాగా



పార్టీలో ఇమిడిపోతారా..? బిజెపి పార్టీలో సమస్యగా మారిపోతారా..! అనే చర్చ బహటాంగానే అచ్చంపేట నియోజకవర్గంలో పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బిజెపి పార్టీలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకి కాషాయ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన విషయం విధితమే ఇద్దరి మధ్య సఖ్యత కుదిరించడానికి సవాల్ గా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు ముందర ఉన్న సమస్య.. ఇరువురి మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనే చందస్తంగా గతంలో వైరు ద్యాం ఉన్నది. ఇటీవల మహేశ్వరంలో జరిగిన సమావేశానికి గువ్వల బాలరాజ్ పోతుగంటి ప్రసాద్ వర్గాలు సమావేశంలో పాల్గొన్నారు. అదేవిధంగా బి ఆర్ఎస్ పార్టీలో ఇద్దరూ ఎమ్మెల్యే ఎంపీగా కొన సాగుతుండగా కల్వకుర్తి జడ్పిటిసి భరత్ ప్రసాద్ కి నాగర్ కర్నూల్ జడ్పీ చైర్మన్గా అవకాశాలు మెండుగా ఉండగా.. భరత్ ప్రసాద్ కి చైర్మన్ పదవి రాకుండా గువ్వల బాలరాజ్ అడ్డుకున్నారని ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగింది. దీంతో సి ట్టింగ్ ఎంపీ పోతుగంటి రాములు బి ఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీలో చేరారు. మళ్లీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బి ఆర్ఎస్ పార్టీని వి డి కమలం గూటికి గువ్వల చేరడం వీళ్లిద్దరి మధ్య మళ్లీ అచ్చంపేట నియోజకవర్గంలో చర్చ మొదలైంది.పార్టీలో ఇద్దరు కలిసి కొనసాగుతారా.. లేక ఎవరైనా నిష్క్రమిస్తారా ఒక వర్గంలో చర్చ కొనసాగుతుంది. . ఇటీవల కాలంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ఉన్న పోతుగంటి భరత్ ప్రసాద్ కి బిజెపి రాష్ట్ర కార్యదర్శి పదవిని బిజెపి అధిష్టానం కట్టబెట్టారు. అంతా సవ్యంగా జరుగుతున్న నేపథ్యంలో గువ్వల ఎంట్రీ తో ఏం జరుగుతుందో పార్టీలో అచ్చంపేట ప్రాంతంలో ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం లో బలంగా ఉండగా, కొల్లాపూర్ నాగర్ కర్నూల్ అచ్చంపేట ప్రాంతంలో తృతీయ శ్రేణిలో కొనసాగుతుంది. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరితే నల్లమల్ల ప్రాంతంలో బిజెపి బలంగా బలపడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇద్దరి మధ్య సహిర్ధ్య కుదిరించడానికి జిల్లా అధ్యక్షుడు నరేంద్ర రావు ఏదైనా బి ప్లాన్ అమలు చేస్తున్నారా? ప్లాన్ అమలు చేస్తే? ఇద్దరు కలిసి పార్టీకి బలోపేతం చేస్తారా అన్న కోణంలో బిజెపి అగ్ర నాయకులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం

**లోకల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ పుంజుకుంటుందా?**

లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఏ రకమైన వ్యూహంతో తమ అభ్యర్థులను గెలుచుకునే విధంగా.. వ్యూహాలు రచించి ఎన్నికల్లో ఉంటుందా లేదా? ఇద్దరి మధ్య సయోధ్య కుదిరితే బిజెపి పార్టీ బలపడుతుందని స్థానాలు గెలిచే అవకాశాలు ఉన్నాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇద్దరు నాయకులు తాటిపైకి వచ్చి, కమలం వికసించేలా ప్రయత్నాలు కొనసాగించాలని ద్వితీయ శ్రేణి నాయకులు బిజెపి శ్రేయోభిలాషులు.. పార్టీ శ్రేణులు తమ అభిప్రాయాన్ని సైతం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇద్దరి నేతలు దశాబ్దాల కాలం పాటు రాజకీయంలో ఉన్నారు కాబట్టి అచ్చంపేట నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ జిల్లాలో వీరిద్దరి మధ్య సయోధ్య కుదిరితే బిజెపి పార్టీ జిల్లా స్థాయిలో బలపడడం ఖాయం.

## ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలి

గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ రెడ్డి

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు సోమవారం రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వీపనగండ్ల గ్రామపంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు తమ యొక్క జాబ్ కార్డును ఆధార్ కార్డును గ్రామపంచాయతీ దగ్గరికి తీసుకొని వచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలని గ్రామపంచాయతీ సెక్రెటరీ రమేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది అని ఇకపై ఉపాధి కూలీలు ఈ కేవైసీ ద్వారా ఆధార్తో అనుసంధానం చేయించుకోవాలని వారు అన్నారు.

## పాఠశాల విద్యార్థుల త్రాగునీరు నిర్వహణ కోసం సహాయం..



**దేవరకద్ర అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి వసతి కోసం ఆర్వో ప్లాంట్ నిర్వహణకు గాను ఎస్ఎస్ సి 1984–85 దేవరకద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు శనివారము అందించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మోహన్ రెడ్డి , సుధాకర్ రెడ్డి మరియు అరుణ మాట్లాడుతూ విద్య కోసం పాఠశాల అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం చెయ్యడానికైనా ముందుంటామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి సుధాకర్ రెడ్డి అరుణ ను పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలియజేసి , శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ రెడ్డిని సన్మానించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు..




**దేవరకద్ర అక్టోబర్ 4 ప్రజా జ్యోతి** దేవరకద్ర గ్రామానికి చెందిన సంజీవ రెడ్డి కుమారుడు వెంకటేశ్వర్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో మున్సిపల్ కమిషనర్ గా ఉద్యోగం సంపాదించినందుకు శనివారము గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి సంజీవరెడ్డికి, వెంకటేశ్వర్ రెడ్డి,కి సుధాకర్ రెడ్డి,కి ఘనంగా శాలువా తో సన్మానం చేశారు. తల్లిదండ్రులకు వెంకటేశ్వర రెడ్డి మంచి పేరు తీసుకొని వచ్చారని వారు అన్నారు.

# శనేశ్వర స్వామికి త్రయోదశి తిలతైలా అభిషేక పూజలు

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 04ప్రజా జ్యోతి** శ్రీ విశ్వవసు సంవత్సరం ఆశ్వీజ మాసం శుక్ల పక్షం ద్వాదశి,త్రయోదశి శనివారం బీజినేపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలోని శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే ప్రత్యేక పూజలు,తిలతైలా అభిషేకలు శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి.శ్రీ.సార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల నిర్వహించారు. ప్రధాన అర్చకులు డా.గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈరోజు ఉదయం ద్వాదశి,సాయంత్రం పాక్షిక ప్రదోషకాలంలో శని త్రయోదశి ఉండడంతో శనీశ్వర స్వామికి పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అశ్వీయుజ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి,త్రయోదశి, చతుర్దశి,అమావాస్య రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితంఉంటుందన్నారు. గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక



మహాన్యాస పూర్వక రుద్రాభిషేక పూజలు,నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేసి గణపతి,నందీశ్వర స్వామి వారికి అర్చనపూజలు. నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం ప్రసాదాల పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య,అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ప్రధాన ఆర్చకులు గర్వ మఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

# డబల్ ఇంజన్ సర్కార్ తోనే.. తెలంగాణ అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే గువ్వల

బిజెపి పార్టీలో భారీగా చేరికలు

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లాఅచ్చంపేట నియోజకవర్గంలోని లక్ష్మాపూర్ బొమ్మనపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శనివారం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ వివిధ పార్టీల కెళ్ళి వచ్చిన కార్యకర్తలకు నాయకులకు కాశయ్య కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నల్లమల్ల ప్రాంతంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు సబ్బండ ప్రజలకు అందుతున్న నేపథ్యంలో.. ప్రధానమంత్రి మోడీ పై విశ్వాసంతో బిజెపి పార్టీలో చేరడం జరిగిందని గువ్వల బాలరాజ్ పేర్కొన్నారు. పార్టీలో పెద్ద మొత్తంలో మహిళలు యువకులు చేరారని ఆయన వ్యాఖ్యానించారు . దేశంలోని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమవు తుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా బొమ్మనపల్లి గ్రామానికి చెందిన 15 మంది బి ఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బిజెపి



పార్టీ యువ నాయకు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు సమక్షంలో పార్టీలో చేరారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీలో భారీ చేరికలు కొనసాగుతాయని మాజీ ఎమ్మెల్యే గువ్వల జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ మాదిగ, శ్రీను నాయక్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు

## స్థానిక ఎన్నికలో రిజర్వేషన్లు ఆదివాసి ఎరుకల కులస్తులకు తీవ్ర అన్యాయం.

నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మల్లేష్.

**కొల్లాపూర్ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రంలో ఏకలవ్య కాలనీలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకొని నేడు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికలు ఆదివాసి ఎరుకల కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా మొత్తం 20 మండలాల పరిధిలో ఒకటి రెండు చోట్ల తప్ప ఎక్కడ కూడా ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించడం లేదు నాగర్ కర్నూల్ జిల్లా మొత్తంలో మా ఎరుకల జనాభా దాదాపు 40 వేల మంది కుటుంబాలు ఉన్న మా ఎరుకల కులస్తులకు ఏ ప్రాంతంలో కూడా రాజకీయ అవకాశాలు కల్పించకపోవడం చాలా బాధాకరం అని మల్లేష్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల అవకాశం ఇవ్వాలని తెలంగాణ వ్యాప్తంగా ఎరుకలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక,సామాజిక, రాజకీయ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోవడం ఎరుకల కులస్తులు చాలా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు శాసనమండలిలో మా తరఫున మాట్లాడే వారే లేఖ సమస్య



పరిష్కారం కావడం లేదన్నారు రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు అయినా ఏర్పడినప్పటి నుంచి ఎరుకల కులస్తులకు రాజకీయ అవకాశాలు ఇవ్వకుండా తొక్కి పెట్టడం అణిచివేతకు నిదర్శనమని మండిపడ్డారు ఇతర కులాలకు అవకాశాలు కల్పించినప్పుడు ఎరుకల కులస్తులకు రాజకీయాల్లో ఎందుకు ఇవ్వడం లేదని ఆయన రాజకీయ పార్టీలను ప్రశ్నించారు నేటికైనా అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసి ఎరుకల జాతిని గుర్తించి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆయా పార్టీలకు ఎరుకల జాతి నుండి వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పట్టణ అధ్యక్షుడు, పడిగే శంకర్ పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు, పడిగే రమేష్ కొల్లాపూర్ మండల అధ్యక్షుడు, శివుడు,కోడేరు మండల ఉపాధ్యక్షుడు, మానపాడు, తిరుపతయ్య, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



**చిన్నంబావి.మండలం అక్టోబర్ 4 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు ఏకగ్రీవంగా చారకొండ బాబును ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డేగ శేఖర్ యాదవ్, గౌరవ సలహాదారులుగా తగరం కురుమయ్య, ప్రధాన కార్యదర్శిగా పోతుగంటి విష్ణు, ఉపాధ్యక్షులుగా సులిగిరి శ్రీనివాసులు, మద్దూరి నాగరాజు, మేకల శేఖర్ యాదవ్, కార్యదర్శులుగా బోరెల్లి జయరాం, పేరుమల వెంకటేష్, కోశాధికారిగా కోళ్ల ఆంజనేయులు, ప్రచార కార్యదర్శిగా కేతాపాగ శివకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా పోతుగంటి చెన్నయ్య, బచ్చలకూర స్వామి, బండారు స్వామి, దేవని కురుమయ్య, బోయ రమేష్, మధుగం బాలరాజు, కానుగల రాజు, శ్యాం ప్రసాద్, సంధ్య కిరణ్ కుమార్ తదితరులు ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు నిజం తప్పిన వ్యవస్థపై మడమ తిప్పకుండా, ప్రజలకు ప్రభుత్వపాలకులకు వారధిగా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకుపోతామని అన్నారు "నా పై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా నన్ను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా తోటి మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

## కబడ్డీ టీంకు బహుమతి అందజేసిన వనం మల్లేష్ యాదవ్



**పెబ్బేరు అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి ):**దసరా పండుగ సందర్భంగా బునాదిపురం గ్రామంలో కబడ్డీ ప్రీమియర్ లీగ్ క్రీడాకారు లందరూ ఆడటం జరిగింది విన్నర్స్ గా వి.ఎన్ రైడర్స్ రణరఫ్స్ గా తేజ రైడర్స్ గెలుపొందాయి గెలిచిన వారికి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి దాత వనం రాములు యాదవ్ రెండవ బహుమతి దాత వనం మల్లేష్ యాదవ్ షీల్డ్ దాతలు సెటమోని బాలరాజు యాదవ్ బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచ్ శివరాజ్ ఉప్పరి రాములు మారమోని నాగన్న మాజీ వార్డ్ మెంబర్ రామన్ గౌడ్ మౌలానా రమేష్ యాదవ్ గుడిసే మహేష్ మూర్తి యాదవ్ ఫెరోజ్ నవీన్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ గ్రామ పెద్దలు క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు. వనం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ యువకులకు క్రీడలు ఎంత ముఖ్యమని తెలిపారు